— తెలుగు డిజిటల్ పత్రిక —

# వేద

(టీ మీడియా అనుబంధం)

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

T MEDIA

నిజం నిష్పక్షపాతం | సమాజం కోసం | 24/7 వార్తలు | డిజిటల్ యుగం | సత్యం మా లక్ష్యం

[illegible] | 26 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 | వెల : ₹ 5.00

## SC గురుకుల సొసైటీలో 550 ఖాళీ పోస్టులు

**టీ మీడియా ,హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణలోని ఎస్సీ గురుకుల సొసైటీలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సొసైటీ పరిధిలో మొత్తం 550 ఖాళీ పోస్టులు ఉన్నట్లు జోనల్ అధికారుల తాజాగా గుర్తించి, దీనికి సంబంధిబింది సమగ్ర నివేదికను సొసైటీ కార్యదర్శికి సమర్పించారు.

విద్యా సంవత్సరం ప్రారంభమైన మటీంరలో విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో, ప్రాధాన్యతా క్రమంలో ఈ పోస్టులను పార్ట్ టైం టీచర్లతో భర్తీ చేయాలని సొసైటీ నిర్ణయించింది.

**పోస్టుల వారీగా పూర్తి వివరాలు..**


- జూనియర్ లెక్చరర్ – 222
- టీజీటీ – 106
- పీజీటీ – 105
- డిగ్రీ లెక్చరర్ – 40
- ఫిజికల్ డైరెక్టర్ – 19
- లైబ్రేరియన – 18
- ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ – 9



గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ తాత్కాలిక నియామకాలను అత్యంత ప్రాధాన్యతతో చేపడుతోంది.

## వరుసగా 3 రోజులు స్కూళ్లకు సెలవ్!

**హైదరాబాద్:** సుదీర్ఘ వేసవి సెలవులు అనంతరం తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడిప్పుడే స్కూళ్లు తెరచుకుంటున్నాయి. ఈ క్రమంలో బడి పిల్లలకు ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. రేపు రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్ని స్కూళ్లు, కాలేజీలకు సెలవు రానుంది.




- మొహర్రం పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పాఠశాలలు, పలు ప్రభుత్వ కార్యాలయాలు శుక్రవారం (జూన్ 26) మూసివేయనున్నారు.
- భారత్‌లో చంద్రుడు ఒక రోజు ఆలస్యంగా కనిపించిన కారణంగా జూన్ 26న (శుక్రవారం) మొహర్రం (ఆషూరా) జరుపుకుంటారు.
- జూన్ 26 (శుక్రవారం) పబ్లిక్ హాలిడేగా ప్రకటించిన సర్కార్.
- శుక్రవారం సెలవు + శని, ఆదివారాలంతో కలిపి వరుసగా 3 రోజులు సెలవులు.
- 9వ మొహర్రం సందర్భంగా జూన్ 25ను ఐచ్ఛిక సెలవుగా ప్రభుత్వం ప్రకటించింది.
- రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పోస్టాఫీసులు మూతపడుతాయి.

## ఇంజనీరింగ్ కౌన్సెలింగ్. వెబ్ ఆప్షన్లు ప్రారంభం

**హైదరాబాద్:** రాష్ట్రంలో ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా తొలి విడత వెబ్ ఆప్షన్ల నమోదు గురువారం నుంచి ప్రారంభం కానుంది. జులై 1 వరకు కొనసాగే ఈ ప్రక్రియలో విద్యార్థులకు మొత్తం 89,252 సీట్లు అందుబాటులో ఉన్నట్లు ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన వెల్లడించారు.



**సీట్ల వివరాలు**

- కన్వీనర్ కోటా సీట్లు – 81,620
- ఈడబ్ల్యూఎస్ కోటా సీట్లు – 7,632
- మొత్తం సీట్లు – 89,252

**కౌన్సెలింగ్ షెడ్యూల్ ఇదే**

| నోటిఫికేషన్ విడుదల | దరఖాస్తులకు చివరి తేదీ | ఆధ్వపస్ల ముగింపు తేదీ | ఆలస్య రుసుము లేకుండా జాబితా పంపే గడువు |
|---|---|---|---|
| జూన్ 29 | జులై 15 | జులై 28 | జులై 29 |

- విద్యార్థులు జాగ్రత్తగా కలాశాలలు, కోర్సులు పరిశీలించి వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలి.
- యాజమాన్య కోటా (బి-కేటగిరీ) సీట్ల దరఖాస్తులు జూన్ 29 నుంచి ప్రారంభం.
- సీట్లు భర్తీ ప్రక్రియ: జేతఈ మెయిన్ ర్యాంకులు → ఎప్‌సెట్ ర్యాంకులు → ఇంటర్మీడియట్ మార్కులు మెరిట్.

## పిల్లల ఆన్‌లైన్ గేమింగ్.. తల్లిదండ్రుల అజాగ్రత్తతో ఆర్థిక నష్టం

**హైదరాబాద్:** పిల్లలు ఆన్‌లైన్ గేమింగ్‌కు బానిసలై తల్లిదండ్రుల బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేస్తున్నారని సీపీ వీసీ సజ్జనార్ తెలిపారు. సైబర్ క్రైమ్ స్టేషన్‌కు వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి ఆయన ఈ విషయాలను బుధవారం వెల్లడించారు.



- పిల్లలు ఫ్రీఫైర్ వంటి గేమ్స్‌లో వర్చువల్ కాయిన్స్, డైమండ్స్ కొనుగోలు చేస్తున్నారు.
- తల్లిదండ్రుల ఫోన్లు, సేవ్ చేసిన కార్డ్ వివరాలు, యాపీఐలను వాడుతున్నారు.
- ప్రతి లావాదేవీకి పిన్, బయోమెట్రిక్ లాక్ తప్పనిసరి చేయాలి.

తల్లిదండ్రులు పిల్లల ఫోన్లలో సేవ్ చేసి వివరాలను తొలగించాలి. ఆన్‌లైన్ లావాదేవీలపై నిత్యం పర్యవేక్షణ అవసరం.